
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
గురువారం 06.02.2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రిబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రియగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

- కులగణన సర్వేపై ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అబద్ధం
- ప్రభుత్వం నిర్వహించిన కులగణన..అగ్రకుల సర్వే
- ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి జానారెడ్డి ఆడిన డ్రామా
- ఈ సర్వేకు ఎలాంటి అధికారికత.. ప్రమాణికతలు లేవు
- కాంగ్రెస్ మీ అయ్య జాగీరా?
- నాకు నోటీసులు ఇవ్వడానికి మీరెవరూ?
- కాంగ్రెస్ పార్టీ మా బీసీలది
- కులగణనపై మాట్లాడని బీసీ ఎమ్మెల్యేల పని అయిపోయింది



# సీఎం మాటలు బూటకం

కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

2లో

## తీన్మార్ మల్లన్నకు షోకాజ్

- కులగణన సర్వే, రెడ్డి సామాజిక వర్గంపై చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ సీరియస్
- వివరణ ఇవ్వాలంటూ కాంగ్రెస్ క్రమశిక్ష కమిటీ నోటీసులు

కలంజ్యోతి, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తీరును, రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ సీరియస్ గా తీసుకున్నది. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కాంగ్రెస్ క్రమశిక్ష కమిటీ బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బీసీల అంశంలో పార్టీ లైన్ దాటి వ్యాఖ్యలు చేశారని మల్లన్నపై అభియోగాలు ఉన్నాయి. ఇటీవల వరంగల్ లో జరిగిన బీసీల బహిరంగ సభలో కులగణన సర్వే, రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారు. కులగణనలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని వ్యాఖ్యానించారు. రెడ్డి సామాజిక వర్గంపై జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారు.ఈ వ్యాఖ్యలు తెలంగాణ వ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు మల్లన్న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చెయ్యాలని..క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీకి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం సీరియస్ కావడంలో కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ బుధవారం తీన్మార్ మల్లన్నకు నోటీసులు ఇచ్చింది.

## త్రిషకు రూ.కోటి

- ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యువ క్రికెటర్
- అండర్-19 ప్రపంచ కప్ లో అద్భుత ప్రదర్శన

3లో





## ఏం చేద్దాం?

హస్తం పార్టీలో మరో సంచలనం

దానం ఇంట్లో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల రహస్య భేటీ

4లో



# పార్టీ లైన్ దాటితే వేటు తప్పదు

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ మల్లన్నకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ హెచ్చరిక
- ఎమ్మెల్సీ అయినా ఎంపీ అయినా క్రమశిక్షణకు లోబడే ఉండాలి
- నేడు సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** పార్టీలో ఎవరైనా సరే క్రమశిక్షణ తప్పితే తప్పకుండా చర్యలు ఉంటాయని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పార్టీలైన్ దాటి మాట్లాడిన వారిపై క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ అయినా ఎంపీ అయినా క్రమశిక్షణకు లోబడే ఉండాలని సూచించారు. క్రమశిక్షణ తప్పిన నాయకులు, ప్రజా ప్రతినిధులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని వెల్లడించారు. బుధవారం గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే శాస్త్రీయపద్ధతిలో జరిగిందన్నారు. అందులో 56 శాతానికి పైగా బీసీలు ఉన్నారని తేలిందన్నారు. అయినా బీఆర్ఎస్ నేతలు స్వార్థ రాజకీయాల కోసం బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఉచ్చులో పడొద్దని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేశారు. కులగణన సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలకు బదులు సలహాలు, సూచనలు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ తో పాటు పార్టీ అంతర్గత విషయాలపై నేడు గాంధీభవన్ లో చర్చలు జరుపుతామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇందులో అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్లు హాజరవుతారని చెప్పారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణతో బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చొరవతో బీసీ కులగణన, ఎస్సీ వర్గకరణకు మోక్షం లభించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీసీ కులగణన జరిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. బిహార్ లాంటి రాష్ట్రాలు కులగణన చేపట్టినా కార్యరూపం దాల్చలేదని గుర్తు చేశారు.

# సీఎం మాటలు బూటకం

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**కలంజ్యోతి, హైదరాబాద్ :** కులగణన సర్వేపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలు.. ప్రకటించిన లెక్కలన్నీ పచ్చి అబద్ధాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కులగణన అగ్రకుల సర్వే అని దీనికి ఎలాంటి అధికారికత.. ప్రమాణికతలు లేవన్నారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి మాజీ మంత్రి జానారెడ్డి ఆడిన డ్రామా అని ధ్వజమెత్తారు.

**పార్టీ ఏమన్నా..**
**మీ అయ్య జాగీరా?**

కులగణన సర్వే తీరును విమర్శించిన తనకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేయడంపై మండిపడ్డారు. అసలు తనకు నోటీసులు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. పార్టీ ఏమన్నా.. మీ అయ్య జాగీరా..? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదేనని వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ పార్టీని వాడుకుంటున్న మీరు పెత్తనం చేసుకుంటూ నన్ను బెదిరించాలని.. డమ్మీలు ఇస్తామంటే నడవదని హెచ్చరించారు. బీసీలకుఅన్యాయం జరిగితే పండబెట్టి తొక్కుతారన్నారు. కులగణనలో తగ్గిన బీసీ జనాభా, రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రంలో బీసీ ఎమ్మెల్యేలెవరూ మాట్లాడకపోవడం దారుణమన్నారు. స్వార్థ రాజకీయాల కోసం కుల ప్రయోజనాలను ఫణంగా పెట్టిన ఆ ఎమ్మెల్యేల పని అయిపోయిందన్నారు. వారి పని జనమే చూసుకుంటారన్నారు. కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు కులగణన సర్వే నివేదికను తప్పు అని చెప్పకుండా పారదర్శకమైందంటూ చెప్పడం దుర్మార్గమన్నారు.

**42శాతం రిజర్వేషన్ కావాలి..**
**టికెట్లు కాదు..**

అంబర్ పేట తులసీనగర్ కాలనీలో 20 వేల మంది ఉంటే అక్కడ సర్వేనే జరగలేదన్నారు. గోల్నాకాలో, మల్కాజిగిరిల కూడా అదే పరిస్థితి ఉందన్నారు. అందుకే ఇది పూర్తిగా ఫేక్ సర్వే అన్నారు. అధికారులు సర్వేలో ప్రకటించినవి దొంగ లెక్కలేనన్నారు. బీసీ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బతీసే ఈ సర్వే రిపోర్టును దహనం చేస్తామని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో చెప్పిన మాటలకు విరుద్ధంగా ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేసి 40 లక్షల బీసీలను గల్లంతు చేశారని మండిపడ్డారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని.. టికెట్లు కాదన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని పదికాలల పాటు కాపాడుకోవాలన్న ఆలోచన రాష్ట్ర నాయకత్వానికి లేదన్నారు.

# 30 ఏండ్ల ఆకాంక్ష నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంగ్రెస్ యూత్ నాయకులు మంద నరేష్



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ యూత్ నాయకులు మంద నరేష్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీల ఆకాంక్షను తీర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎస్సీ సామాజిక వర్గం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎస్సీ మాజిక వర్గం ఎప్పటికీ రుణపడి ఉంటుంది అన్నారు.



# దివ్యాంగుడికి వీల్ చైర్

## సహస్ర ఫౌండేషన్ దాతృత్వం

**కలంజ్యోతి, మహబూబాబాద్ :** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని బాబునాయక్ తండాకు చెందిన నరేష్ పుట్టుకతోనే దివ్యాంగుడు.. తల్లిదండ్రులు మరణించడంతో నరేష్ పెద్దమ్మ అన్నీ తానై ఆ.. దివ్యాంగుడిని పోషిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ తప్ప మరో సహాయం మాత్రం అందలేదు. కనీసం బయటకు, లోపలకు తీసుకువెళ్ళడానికి వీల్ చైర్ అయినా ఇప్పించండంటూ ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదు. మిత్రుల ద్వారా నరేష్ దీనపరిస్థితిని తెలుసుకున్న వరంగల్ లోని సహస్ర ఫౌండేషన్ బాధ్యులు స్పందించారు. విషయం తెలిసి 24గంటలు కూడా తిరగకుండానే నరేష్ వద్దకు వీల్ చైర్ తో సహా చేరుకున్నారు. టీయుడబ్ల్యూజే(ఐజేయూ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను నరేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గాడిపల్లి శ్రీహరి, సహస్ర ఫౌండేషన్ బాధ్యులు అజ్మీర్, ప్రవీణ్, భరత్, రాజు, వినయ్, శివ, విష్ణువర్ధన్, మణిదీప్, బాబునాయక్ తండావాసులు పాల్గొన్నారు.

# రెడ్డి కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## భూంపల్లి రాఘవరెడ్డి

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** రెడ్డి కులస్తులపై తీన్మార్ మల్లయ్య అలియాస్ చింతపండు నవీన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఇల్లంతకుంట రెడ్డి సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేయడం జరిగింది. తీన్మార్ మల్లయ్య రెడ్డి కులస్తులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, వడ్డిక అనిల్ రెడ్డి, కరివేదా కరుణాకర్ రెడ్డి, అన్నాడి నరేందర్ రెడ్డి, భూంపల్లి రవీందర్ రెడ్డి, కోరెం నారాయణరెడ్డి, భూంపల్లి సాంబ రెడ్డి, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, నారెడ్డి మహేందర్ రెడ్డి, తూముకుంట తిరుపతిరెడ్డి, చెరుకు మల్లారెడ్డి, పారిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గూడ నరేందర్ రెడ్డి, పాశం రవీందర్ రెడ్డి, కట్ట నరసింహారెడ్డి పలు గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
గురువారం 06.02.2025 Local News



## బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలి

### మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో అవగాహన ర్యాలీ

**కలాంజ్యోతి, చెన్నారావుపేట :** వరంగల్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మహిళ సాధికారత కేంద్ర తరపున డిస్ట్రిక్ట్ లో కోఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హరిత ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పావని, హరిత మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. దానికి చదువు ఎంతో ముఖ్యమని తెలుపుతూ ఆడపిల్లల సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత ఆడపిల్లలు తమ హక్కులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# త్రిషకు రూ.కోటి నజరానా

### ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం



**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణ మహిళా క్రికెటర్ గొంగడి త్రిషకు సీఎం రేవంత్ రెడ్డి రూ.కోటి నజరానా ప్రకటించారు. ఆమెతో పాటు క్రికెటర్ ధృతి కేసరి, అండర్ -19 వరల్డ్ కప్ టీం హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ.10 లక్షల చొప్పున నజరానా ప్రకటించారు. ఇటీవల మలేషియాలో జరిగిన మహిళల అండర్ -19 టీ 20 ప్రపంచకప్ లో తొలి సెంచరీ నమోదు చేసిన త్రిష బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అండర్-19 ప్రపంచ కప్ లో అద్భుతంగా రాణించిన త్రిషను సీఎం అభినందించారు. భవిష్యత్ లో దేశం తరపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. అలాగే గొంగడి త్రిషకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నజరానా ప్రకటించింది. త్రిషకు రూ.10 లక్షలు, ఆమె హెడ్ కోచ్‌కు రూ.5 లక్షలు, ట్రైనర్ శాలినికి రూ.5 లక్షల నజరానా ప్రకటించినట్లు బుధవారం స్పష్టం చేశారు.

## ఉపాధ్యాయులపై పోక్సో కేసు

కలంజ్యోతి, నిర్మల్ : నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఉన్నత పాఠశాలలో బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న మనోహర్ రెడ్డి, మోహన్ రావు లపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయి కిరణ్ తెలిపారు. ఈ మేరకు కేసు విచారణ చేపట్టినట్లు వివరించారు.

## మాదక ద్రవ్యాల బారిన పడొద్దు

### జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్

**కలంజ్యోతి, మంచిర్యాల :** యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లోని పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వ హించిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలబాలికలు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. యువత తాము ఉన్న పరిసరాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నం. 14446 ద్వారా పోలీసు లకు సమాచారం అందించాలని, దీనిని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థు లతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించి, యాంటీ డ్రగ్స్ సంబంధిత వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి యాంటీ డ్రగ్స్ అంశంపై రూపొందించిన గోడప్రతులను ఆవిష్క రించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మనీషా రాథోడ్, నస్పూర్ ఎస్ఐ. సుగుణాకర్, జిల్లా బాలల సంరక్షణ అధి కారి ఆనంద్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి ఫర్జానా, జిల్లా హెడ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ సమన్వయకర్త సౌజన్య, జెండర్ స్పెషలిస్ట్ విజయ, చైల్డ్ లైన్ సమన్వయకర్త ప్రేమ్కుమార్, సురేష్, రమ విద్యార్థులు పాల్గొన్నారు.





## పోలీసు క్రీడల్లో నిర్మల్ పోలీసుల ప్రతిభ

**కలంజ్యోతి, నిర్మల్ :** కరీంనగర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 లో బాసర జోన్2, తరపున నిర్మల్ పోలీస్ క్రీడాకారులు రెండు పతకాలు సాధించారు. ఇంకా అనేక క్రీడల్లో క్వార్టర్ ఫైనల్ దాకా వెళ్లి తమ సత్తా చాటారు. నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కల్యాణి మహిళా కానిస్టేబుల్ ఆర్చరీ 30 మీటర్ల విభాగంలో బంగారు పతకం, ఏఆర్ ముఖ్య కార్యాలయంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ ముత్యం 100 మీటర్ల విభాగంలో కాంస్య పతకం సాధించాడు. వీరిని ఎస్పీ జానకి షర్మిల అభినందించారు. రీ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని, జిల్లాలో పోలీస్ క్రీడాకారులకు అన్ని విధాలుగా తోడుంటామని చెప్పారు. క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని అందరూ క్రీడల్ని ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామ్ నిరంజన్ రావు, ఆర్.ఎస్ఐ రవి కుమార్, పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం..

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** 2025-26 బడ్జెట్ లో మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు రూ.12 లక్షల వార్షిక ఆదాయం పన్ను రద్దు చేసినందుకు భీమదేవరపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీరామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మండల మాజీ అధ్యక్షులు పైడిపల్లి వృద్ధిరాజ్, మంజుల నారాయణ, భిక్షపతి, దొంగల వేణు, పృధ్విరాజు, కంకల సదానందం, బైరి సదానందం, రంగనాయకుల ప్రదీప్ రెడ్డి, లక్కిరెడ్డి మల్లారెడ్డి, గద్ద రాజేందర్, సింగం రాజేందర్, మాడం సంపత్, సిద్ధమల్ల రమేష్, మంగ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎల్పీ

కలంజ్యోతి, హైదరాబాద్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం నేడు భేటీ కానుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభంకానుంది. ఇందులో ఇటీవల ప్రభుత్వం నిర్వహించి.. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించనున్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేయనున్నారు.

# ఏం చేద్దాం?

### హస్తంలో మరో సంచలనం

### దానం ఇంట్లో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల రహస్య భేటీ



**కలంజ్యోతి, హైదరాబాద్ :** సంచలనాలకు కేరాఫ్ గా మారిన అధికార పార్టీలో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు అందుకున్న పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు బుధవారం ప్రత్యేకంగా భేటీ కావడం చర్చనీయాంశంగా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇంట్లో తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, గూడెం మహిపాల్ రెడ్డి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి సమావేశం అయ్యారు. వారితో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో న్యాయపరంగా ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై ఈ భేటీలో చర్చించుకున్నారు. దాంతో పాటు తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, సుప్రీంకోర్టుకు ఇచ్చే సమాధానంపై కూడా చర్చలు జరిపినట్లు సమాచారం. చివరకు ఎమ్మెల్యేలందరూ వెంటనే ఢిల్లీకి వెళ్లి అక్కడ ఏఐసీసీ అగ్రనేతలతో సమాలోచనలు చేయాలని యోచిస్తున్నట్లుగా తెలిసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఈ నెల 4న నోటీసులు జారీ చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసిన అసెంబ్లీ సెక్రటరీ..పార్టీ మార్పు వ్యవహారంపై లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని అందులో కోరారు. స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు అందుకున్న ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని విన్నవించారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైన తర్వాత ఆ పార్టీ నుంచి గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాంతో ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ప్రతిపక్ష బీఆర్ఎస్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాకపోవడంతో బీఆర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లింది. ఈ మేరకు బీఆర్ఎస్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన దేశ అత్యున్నత న్యాయస్థానం పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు.

### త్రివేణి సంగమంలో

## మోదీ పుణ్య స్నానం



ప్రయాగ్ రాజ్: : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో బుధవారం పుణ్య స్నానమాచరించారు. ఉదయం 10 గంటలకు ప్రయాగ్ రాజ్ ఏయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. అక్కడ ప్రముఖ సాధు, సంతువులతో కలిసి కాసేపు ముచ్చటించారు. అనంతరం 10.45కు అరైల్ ఘాట్ కు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా పడవలో సీఎం యోగి ఆదిత్యనాథ్ యోగితో కలిసి అరైల్ ఘాట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులకు అభివాదం సమర్పించారు. 11 గంటలకు స్నానమాచరించారు. 11.30 గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11.45కు తిరిగి హెలిప్యాడ్ కు చేరుకున్నారు. 12.30 గంటలకు వాయుదళ ప్రత్యేక విమానంలో ఢిల్లీకి పయనమయ్యారు.

